# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 47 | వరంగల్ | గురువారం, 30 అక్టోబర్ 2025 | పేజీలు : 03




## వర్షంలోనూ ప్రచారం

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి సీతక్క, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2



# ముంచెత్తిన 'మొంథ'

- ఇండ్లల్లో వరద నీరు.. అస్తవ్యస్తంగా డ్రైనేజీలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


పాలకుర్తి వాణి, పాలకుర్తి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా నికి ప్రజలు నానా ఇబ్బందులు వాడుతున్నారు.పాలకుర్తి మండల కేంద్రంలోని పోతన జూనియర్ కాలేజీ పరిసర ప్రాంతంలో సైడ్ డ్రైనేజీ కాలువలు లేక ఇండ్లలోకి నీరు చేరడంతో నీట మునిగిన ఇంటి సామాగ్రి,నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో పలు వీధులలో నిర్మించిన సైడ్ కాలువలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. సైడ్ కాలువ లో నీరు వెళ్లకపోవడంతో, వర్షం నీరు తోడై ఇంటి నివాస ప్రాంతాలలో చేరాయి. అధికారులు స్పందించి తగు సహాయక చర్యలు చేపట్టి బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు. సోమేశ్వర ఫంక్షన్ హాల్ వెనుక లో ఉన్న సైడ్ కాలువలు మురుగునీరు వెళ్లాక, వరద నీరు తో ప్ ఇళ్లల్లోకి చేరటంతో నివాస ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పోతన కాలేజీ, విశ్వ సాయి కాలేజీ సమీపంలోని పలు వీధులలో సైడ్ కాలువ లేకపోవడంతో వర్షం నీరు చుట్టుపక్కల ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సైడ్ కాలువ నిర్మించాలని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోలేదని అన్నారు.




WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745

# వర్షాన్ని లెక్కచేయకుండా..

- నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం
- పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో, భారీ వర్షం కురుస్తున్నా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచార యంత్రాంగం ఉత్సాహంగా సాగుతోంది. ఈ క్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , వర్షాన్ని లెక్కచేయకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.స్థానిక మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రాంతీయ నాయకులతో కలిసి యశస్విని రెడ్డి ప్రజలను కలుస్తూ, చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే అన్నారు. ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు వేసి, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వర్షం సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలు వెనుదిరగడం లేదని ఇది ప్రజా విశ్వాసానికి నిదర్శనం అన్నారు. ప్రజలు ఈ సారి నవీన్ యాదవ్ స్పష్టమైన మద్దతు ఇవ్వబోతున్నారు అని అన్నారు.







# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు అందుబాటులో ఉండాలి.
- జిల్లా కలెక్టర్లకు ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మొంథ తుఫాన్ ప్రభావంతో జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ ద్వారా మాట్లాడి, అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రధాన కార్యస్థానాల్లోనే అందుబాటులో ఉండాలని సూచించారు. ఇటీవల ప్రారంభమైన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, రైతులు మరియు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో వర్షాలు తీవ్రంగా కురుస్తుండటంతో ప్రజల భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తక్కువ ప్రాంతాలు, చెరువులు, వాగులు, నిండిపోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవి. అవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పిల్లలను నీటి ప్రదేశాలకు వెళ్లనీయకూడదని అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలకు సూచించారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, గ్రామపంచాయితీ, ఇర్రిగేషన్ విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, వర్షాల ప్రభావంతో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిపోతే వెంటనే స్పందించి పరిష్కరించాలి అని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. తాను స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నాను. ఎక్కడైనా అత్యవసర సహాయం అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు లేదా అధికారులను తక్షణమే సంప్రదించాలని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, అధికారులు పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టంగా సూచించారు.

## వర్షాలతో రైతులు
# జాగ్రత్తగా ఉండాలి
## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ : భారీ వర్షాల నేపథ్యంలో జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగాం జిల్లా పాలకుర్తి లోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

## అధికారులను అప్రమత్తం చేసిన
# వరంగల్ ఎంపీ కావ్య

- వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్



**పాలకుర్తి వాణి, వరంగల్ :** మొంథా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల భద్రతపై అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు.జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్డు భద్రత తదితర శాఖల అధికారులతో ఎంపీ డాక్టర్ కావ్య టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న గ్రామాలు, కాలనీల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని ఎంపీ సూచించారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ చేపలు పట్టడానికి, నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని ఎంపీ ప్రజలను హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ల వద్దని, అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని ఎంపీ గారు విజ్ఞప్తి చేశారు.వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సహాయక బృందాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహారపదార్థాలు, వైద్య సాయం, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

# రఘునాథపల్లిలో తప్పిన ప్రమాదం



**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. హన్మకొండ నుంచి హైదరాబాద్ దిశగా వెళుతున్న కారు వర్షంలో జారి మండల కేంద్రంలోని ఆర్ఎక్స్ కాంప్లెక్స్ సమీపంలో డివైడర్‌ను ఢీకొంది. ఆ క్షణంలోనే డ్రైవర్ అప్రమత్తమవడంతో వాహనంఅదుపులోకివచ్చింది.అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం చోటు చేసుకోలేదు. క్షణాల్లో జరిగిన ఈ ఘటన చూసి అక్కడికొచ్చినవారు ఊపిరి పీల్చుకున్నారు. వర్షపు నీటితో జారుడు మార్గం కారణమై ప్రమాదం చోటుచేసుకున్నదని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

# మొంథ బీభత్సం


















Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341